



# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 17 సెప్టెంబరు, 2026 | పేజీలు :08


# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ప్రజలకు మెరుగైన సేవలు అందేలా మండల రెవెన్యూ కార్యాలయాల పనితీరు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. భూ పునఃసర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హత కలిగిన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బుధవారం కమాన్‌పూర్ తహసీల్దార్ కార్యాలయం, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల,జూలపల్లి ఎంపీపీఎస్ పాఠశాల,జూలపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జరుగుతున్న పనితీరును పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

**ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించాలి :** కమాన్‌పూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మండల రెవెన్యూ కార్యాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు, సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. భూ పునఃసర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎస్ఐఆర్‌లో భాగంగా జారీ చేసిన నోటీసులపై జరుగుతున్న విచారణ వివరాలను తెలుసుకున్నారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

**సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయాలి :** జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు, బోధన విధానాలను పరిశీలించారు. నిర్ణీత సమయంలోగా సిలబస్‌ను పూర్తి చేయాలని, ప్రతి విద్యార్థికి సబ్జెక్టులపై మంచి విషయ పరిజ్ఞానం కల్పించేలా బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఉత్తమ బోధన–అభ్యసన సామగ్రి (టీ.ఎల్.ఎం.)ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు.

**పదో తరగతి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి :** పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక బోధన అందించాలని, ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్షలకు సమర్థంగా సన్నద్ధమయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.

**ప్రాథమిక స్థాయిలో మౌలిక నైపుణ్యాలు పెంపొందించాలి :** జూలపల్లి ఎంపీపీఎస్ పాఠశాలను పరిశీలించి చిన్నారుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల్లో మౌలిక నైపుణ్యాల అభివృద్ధిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా చదవడం, రాయడం, ప్రాథమిక గణిత అంశాలను చేయగలిగే స్థాయికి చేరేలా బోధన అందించాలని ఆదేశించారు.



**అంగన్‌వాడీ పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ :** జూలపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి చిన్నారుల హాజరు,ఆరోగ్యం, పోషకాహార పరిస్థితులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని ప్రతి చిన్నారిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, పిల్లల కు సంబంధించిన అన్ని వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఎస్ఏఎం, ఎంఏఎం కేటగిరీల్లో ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. వారి ఆరోగ్యం, పోషక స్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ప్రత్యేక సంరక్షణ అందించాలని సూచించారు.ఈ పర్యటనలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనోత్సవాన్ని ప్రశాంత వాతావరణలో నిర్వహిస్తాం

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కరీంనగర్‌లో ఈనెల 23న నిర్వహించనున్న వినాయక నిమజ్జనోత్సవాన్ని బ్రహ్మాండంగా ప్రశాంత వాతావరణలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. గతంలో నిమజ్జన సమయంలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈసారి ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి మానకొండూర్, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని చింతకుంట, కొత్తపల్లి ప్రాంతాల్లో వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి బండి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై.సునీల్ రావు, నగరపాలక సంస్థ కమీషనర్ ప్రపుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిలతోపాటు వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్ లైటింగ్, భారీ క్రేన్లు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ తదితర సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. కరీంనగర్‌లో గణనీయ సంఖ్యలో వినాయక విగ్రహాలు మానకొండూర్ చెరువు, చింతకుంట కాకతీయ కెనాల్,కొత్తపల్లి ప్రాంతాల్లో నిమజ్జనం కానున్న నేపథ్యంలో నీటి



లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇరిగేషన్ అధికారులు ఇందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అన్ని శాకల అధికారులు సమన్వయంతో పని చేసి భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగుకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నగరపాలక సంస్థ తరపున గతంతో పోలిస్తే రెట్టింపు స్థాయిలో నిమజ్జన ఉత్సవ ఏర్పాట్లకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి పెండింగ్..
# దరఖాస్తులలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం ఆయన అన్ని మండలాల తహసీల్దార్లతో భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, ఇతర రెవెన్యూ అంశాలపై సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారిగా పెండింగ్‌లోని దరఖాస్తులు ఎన్ని అని ఆరా తీస్తూ వాటి పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన జరుపుతూ ఈనెలాఖరులోగా అన్నింటిని పరిష్కరించాలని కలెక్టర్ గడువు విధించారు. జూలై 31లోగా వచ్చిన అర్జీలలో ఏ ఒక్కటి కూడా పెండింగ్‌లో ఉండకూడదన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని, ఇసుక కేటాయింపులో అక్రమాలకు తావు లేకుండా, మధ్య దళారుల ప్రమేయం లేకుండా గట్టి నిఘా కొనసాగించాలన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని, అర్హులైన వారికి లాటరీ విధానంతో ఇళ్లను కేటాయించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్మూర్ సబ్‌కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ గీత, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయకుమారి, తహసీల్దార్లు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యకు ప్రభుత్వ పాఠశాలలు

చైర్ పర్సన్ రాజకుమారి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో గడిచిన శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు బూట్లు పంపిణీ చేయడం జరిగింది.బుధ వారం రోజున పాఠశాల చైర్ పర్సన్ సబ్బు రాజ కుమారి సతీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ సమ క్షంలో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లు పంపిణీ చేశారు.కార్పొరేట్ స్కూళ్లో మాదిరిగానే మన స్కూళ్లో కూడా ఆంగ్ల విద్యను బోధిస్తున్నారు విద్యార్థిని తల్లి దండ్రులు అధిక ఫీజులు వసూలు చేసే కార్పొ రేట్ స్కూళ్లో కాకుండా మన ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించాలని ఆయన గ్రామ ప్రజ లకు విజ్ఞప్తి చేసారు.ఉప సర్పంచ్ విద్యా ర్థిని,విద్యార్థులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు.సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని ఏడవ వార్డు లో పల్లె దవాఖా నను వార్డ్ కౌన్సిలర్ వర ప్రదీప్ తో కలిసి పరి శీలించారు. ప్రజల అందిస్తున్న వై ద్య సేవల గురించి డాక్టర్ సింధుజ తో చర్చించారు.కౌన్సి లర్లు ఒకటో వార్డ్ కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్,15వ వార్డు కౌన్సిలర్ గాదాసు మంజుల రవీందర్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటలే ఊపిరిగా.. విజయాలే లక్ష్యంగా

అన్న టెన్నిస్‌లో..

చెల్లెలు యోగాలో రాష్ట్రస్థాయికి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** చదువుతో పాటు క్రీడల్లో రాణించవచ్చని నిరూపిస్తున్నారు పెగ డపల్లి సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ విద్యార్థులు కోడారి శ్రీహంస్, శ్రీనిధి.జిల్లాస్థాయిలో సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.కూనారం గ్రామానికి చెందిన 6వ తరగతి విద్యార్థి కోడారి శ్రీహంస్ జిల్లాస్థాయి టెన్నిస్ పోటీల్లో ప్రతిభ కనబరిచి ఈ నెల 17, 18, 19న హైదరాబాద్ ఎల్.బి.స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యాడు.శ్రీహంస్ చెల్లెలు,3వ తరగతి విద్యా ర్థిని శ్రీనిధి యోగాలో రాణిస్తోంది. రామగుం డంలో జరిగిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో అద్భుత ప్రదర్శన చేసి తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర స్థాయి యోగా ఛాంపియన్‌షిప్‌కు ఎంపి కైంది.వీరి తండ్రి కోడారి సంపత్ ఆర్మీలో జాతీయ క్రీడాకారుడు, ప్రస్తుతం పోలీస్ కాని స్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు.తండ్రి స్ఫూర్తితో పిల్లలు క్రీడల్లో రాణిస్తున్నారు. వీరి విజయంలో కోచ్ కొమురోజు శ్రీని వాస్,పీఈటీ నరేష్ పాత్ర కీలకం.ఈ సంద ర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ విద్యార్థులను అభినందించారు.





# సమ్మె లేకుండానే 24 డిమాండ్లను సాధించాం

ఎఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సింగరేణి లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఒకరోజు కూడా సమ్మె చేయకుండా సమ్మె నోటీసు ద్వారా 24 డిమాండ్ లను ఒప్పందం ద్వారా సాధించుకున్నామని ఇది కార్మికుల విజయం అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. బుధ వారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐ టియుసి ఆర్జీ వన్ బ్రాంచి జనరల్ బాడీ సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో 2023 డిసెం బర్ 27 న జరిగిన ఏడవ సారి గుర్తింపు సంఘంగా గెలిచి నప్పటి నుండి స్ట్రక్చర్ కమిటీలలో కార్మికుల సమస్యలపై జరిపినా పరిష్కారం కాకుంటే ,కార్మిక సమస్యల పరి ష్కారం కోసం జూన్ 8న 31 డిమాండ్లతో సమ్మె నోటీస్ ఇవ్వాల్సి వచ్చిందని, ఫలితంగా యాజమాన్యం దిగివచ్చి ఆగస్టు 27 న హైదరాబాద్ లో రీజనల్ లేబర్ కమిషనర్ సమక్షంలో కార్మికులకు అనుకూలంగా 24 డిమాండ్ల పై చారిత్రాత్మక ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. ఇట్టి ఒప్పందంలో ముఖ్యంగా పెర్క్స్ పై ఇన్‌కమ్ టాక్స్ ను కోల్ ఇండియా తరహాలోనే సింగరేణి కార్మికులకు కూడా పెర్క్స్ పై పడే ఇన్‌కమ్ టాక్స్‌ను కంపెనీయే చెల్లిస్తుందని ఆయన అన్నారు. మారు పేర్ల డిపెండెంట్ లకు కమిటీ రిపోర్ట్ ఆధారంగా ఉద్యోగాలు ఇస్తామని ఒప్పుకున్నారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో సహజ మరణం పొందిన కార్మికుని కుటుంబానికి ఇచ్చే ఎక్స్ గ్రేషియా రూ. 20 లక్షలకు పెంచారని, సొంత ఇంటి పథకాన్ని కోల్ ఇండియా, తరహాలో అమలుకు పరిశీలన చేసి అమలు చేస్తారని అన్నారు. లాభాల్లో వాటా 40 శాతం ఇవ్వాలని డిమాండ్ చేయగా దసరా పండుగకు ముందే కార్మికులకు లాభాల్లో వాటా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రక టన చేయించి చెల్లిస్తామని అంగీకరించారని అన్నారు. అదేవిధంగా 35 నుండి 40 సంవత్సరాల వయస్సు గల పెండింగ్ డిపెండెంట్ల సమస్యల పరిష్కారానికి అంగీ కారం జరిగిందని తెలిపారు.

## ఎస్‌టిలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కెసిఆర్‌దే

మాజీ శాసనసభ్యుడు

దాసరి మనోహర్ రెడ్డి డిమాండ్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణలో ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వాని దేనని, గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ లను వెంటనే అమలు చేయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రోజునపెద్దపల్లి మండలంలోని గోపయ్యపల్లి గ్రామంలో లంబాడి తండ లో గ్రామస్తులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల విద్య, ఉద్యోగ అవకాశాలను పెంచాలనే లక్ష్యంతో బీఆర్ ఎస్ ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్ కల్పించిందని తెలి పారు.గిరిజనులకు విద్య, ఉద్యోగాల్లో మరిన్ని అవకా శాలు కల్పించడంతో పాటు రాజకీయంగా కూడా తగిన ప్రాధాన్యత కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గోండులు,లంబాడీలు,నాయక్‌పోడులు తదితర గిరిజన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్ ద్వారా ప్రయోజనం కల్పించాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసు కుందని తెలిపారు.మార్కెట్ కమిటీ పాలకవర్గాల్లో గిరిజను లకు రిజర్వేషన్లు కల్పించి, గిరిజనులకు రాజకీయ అవకా శాలు కల్పించే విధంగా కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

# అన్నదాన కార్యక్రమం

**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు భక్తిశ్రద్ధ లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక మండ పంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుం మధు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హాజరై అన్నదాన కార్యక్ర మంలో పాల్గొనడమే కాకుండా భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాలను వడ్డించారు. ఈ అన్నదానంలో పట్టణ ప్రజలు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆనందంగా ఉందని తెలి పారు. బొజ్జ గణపయ్య దివ్య కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు బాగా పండి ప్రజలం దరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.

## ఒయూ విద్యార్థిని ఆత్మహత్యకు కారకులపై అట్రాసిటీ కేసు నమోదు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఉస్మానియా ఇంజినీరింగ్ కాలేజీ బీటెక్ విద్యార్థిని తాండ్ర అక్షితరాణి (21) ఆత్మహత్యకు కారకులైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.గోదావరిఖని లెనిన్ నగర్ లో నివాసముంటున్న దళిత విద్యార్థిని అక్షితరాణి ఈ నెల 12న ఆత్మహత్యాయత్నానికి పాల్పడి 13న గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందారని,ఈ ఘటనపై బుధవారం రేగడి మద్దికుంట గ్రామంలో తల్లిదండ్రులను కలిసి వివరాలు సేక రించినట్లు సంఘం నాయకులు తెలిపారు.2022లో నస్పూర్ పాలిటెక్నిక్ లో మైనింగ్ డిప్లమా చదువుతున్న సమ యంలో లెక్చరర్ జెట్టి నవీన్ లైంగిక వేధింపులకు గురిచేశా డని, తర్వాత OUలో బీటెక్ మైనింగ్ లో చేరి ఈ ఏడాది జన వరిలో గోదావరిఖని 2 ఇంక్లైన్ లో అప్రెంటిషిప్ చేస్తున్న సమయంలో ఓవర్ మెన్ బొమ్మకంటి రవికుమార్ వేధించా డని, ఈ విషయంపై రామగుండం డివిజన్1 జీఎం లలిత్ కుమార్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీలకు ఐపిఎస్ విద్యార్థులు

జిల్లా స్థాయి ర్యాంకింగ్ పోటీల్లో

మూడు పతకాలు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** టెన్నిస్ పోటీల్లో సుల్తానా బాద్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కన బరిచారు. ఇటీవల సుల్తానాబాద్‌లోని ఎస్ఎస్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి ర్యాంకింగ్ టెన్నిస్ పోటీల్లో ముగ్గురు విద్యా ర్థులు పతకాలు సాధించి 17న హైదరాబాద్ ఎల్బీ స్టేడి యంలో జరిగే రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలకు అర్హత సాధించారు.15 సంవత్సరాల బాలుర విభాగంలో ఎన్. సహర్ష్ బంగారు పతకం సాధించాడు. 13 సంవ త్సరాల బాలుర విభాగంలో పి. కౌశిక్, శ్రీతన్ దీక్షన్ కాంస్య పతకాలు సాధించారు. విద్యార్థుల విజ యంపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థు లను పోటీలకు సిద్ధం చేసిన టెన్నిస్ కోచ్ సత్యనారా యణను అభినందించారు.

## సాయుధ పోరాట వారోత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ సిరిసిల్ల నియోజకవర్గ ఇంఛార్జ్ గుంటి వేణు, పట్టణ కార్యదర్శి పంతం రవి పిలుపునిచ్చారు. బుధవారం సిపిఐ కార్మిక భవనం సుభాష్‌నగర్‌లో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమా వేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించా లని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరి త్రను భవిష్యత్ తరాలకు అందించే విధంగా పాఠ్యాంశాలలో చేర్చా లని కోరారు. ప్రపంచ మానవాళికే విప్లవ పాఠాలను నేర్పించిన మహత్తరమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎటు వంటి పాత్రలేని బిజెపి ఆర్ఎస్ఎస్ లాంటి వారు కొందరు జరిగిన సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం కొట్లాటలుగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. వెట్టి చాకిరి నుంచి అలసిపోయిన మట్టి మనుషులు చేసిన మహత్తర పోరాట మని దున్నేవాడికే భూమి కావాలని వెట్టిచాకిరి నుంచి విముక్తి కావాలని దేశముకులు దొరలు జమీందారులకు వ్యతిరేకంగా జరి గిన పోరాటమని గుర్తు చేశారు. కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి, కామ్రేడ్ సింగిరెడ్డి భూపతిరెడ్డి కాంస్య విగ్రహాలను సిరిసిల్లలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నేడు హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే భారీ ముగింపు సభకు ఈ ప్రాంత ప్రజలు అత్యధి కంగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీసం లక్ష్మణ్, సోమ నాగరాజు, రాకేశ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేపై రైతులకు అవగాహన

-హాజరైన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** భూముల రీ సర్వే ప్రక్రియ తదితర అంశా లపై వీర్నపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం గ్రామసభ నిర్వహించగా, జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ భూముల వివార లను క్షేత్ర స్థాయిలో పక్కగా సేకరించాలని, రోజు వారీగా లక్ష్యం నిర్దేశించుకుని, రీ సర్వే పూర్తి పారదర్శకతతో చేయాలని అధికారు లకు సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీని వాస్, డి ఐ వెంకటచారి, డిప్యూటీ తహసీల్దార్ పావని, ఆర్ ఐ లు శివకుమార్, మహమ్మద్ ఉమెర్ తదితరులు పాల్గొన్నారు.

## భూసర్వేకు రైతులు సహకరించాలి..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలం కేంద్రంతో పాటుగా అన్ని గ్రామాలలో భూసర్వే నిర్వహణను బుధవారం చేపట్టారు. గొల్ల పల్లి గ్రామంలో జరుగనున్న భూసర్వే కార్యక్రమానికి రైతులు సహ కరించాలని గొల్లపల్లి సర్పంచ్ కొండరమేష్‌గౌడ్ కోరారు.ఆయన అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.అంతేకాకుండా మండల కేంద్రంలో సర్పంచ్ ఎలుగందుల నర్సింలు గ్రామసభ జరి గింది.రైతులకు సంబంధించిన విషయాలను మాట్లాడారు.మండల రెవిన్యూ అధికారులు నిర్వహించిన గ్రామసభలో కొందమంది భూ బదలాయింపులో 1990–2024లో కొన్ని తప్పిదాల వలన రైతులకు అగచాట్లు ఏర్పడుతున్నాయని పాలక వర్గ సభ్యులు మాలోతు కిరణ్‌నాయక్ అన్నారు.ఎల్లారెడ్డిపేట రైతులకు న్యాయం చేయాలని కోరారు.కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు సర్పంచ్ నర్సింలు వార్డు మెంబర్లు ఉన్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** వేములవాడలోని స్థానిక పద్మ శాలి సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా పద్మ శాలి సంఘం ప్రాంగణంలో బుధవారం ప్రత్యేక అభిషేకం మరియు విశేష గణపతి హోమం కార్యక్రమాలను అత్యంత భక్తిశ్ర ద్ధలతో నిర్వహించారు. పాల్గొని భక్తులకు ప్రసాదాలను అందజే శారు. ఈ సందర్భంగా సంఘ నిర్వాహకులు మాట్లాడుతూ.. పద్మ శాలి సంఘం ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలకు పైగా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఎంతో నియమ నిష్ఠలతో, వైభవంగా నిర్వ హిస్తున్నామని తెలిపారు. ఈ రోజు శాస్త్రోక్తంగా హోమంతో పాటు విశేష అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి అన్నదాతగా తాటికొండ రాజయ్య వ్యవ హరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు రాంపల్లి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి తాడికొండ రాజ్ కుమార్, కోశాధికారి రాపల్లి శ్రీధర్, ఉపాధ్యక్షులు నాగుల విష్ణు, వాసం భూమేష్, నడిగట్ల బిక్షపతి, వాసం వెంకటస్వామి, అంబటి ఘంటాద్రి, వేముల భాస్కర్, దూస రఘు, వేముల గంగా ధర్, గుజ్జ మనోహర్, పాటు పద్మశాలి కుల సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోషణ్‌మహ్ కార్యక్రమం

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ఆధ్వర్యంలో సారంగాపూర్ మండల స్థాయి పోషణ్‌మహ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పౌష్టికాహారానికి సంబంధించిన వంటలను ప్రదర్శన చేసి అందులో ఉన్నటువంటి పోషక విలువల గురించి వివరించారు. ఎమ్మార్వో వహియోద్దిన్, ఎంపిడివో నీరజ, సారంగాపూర్ మండల గ్రామాల సర్పంచులు, సిడిపివో వాణి శ్రీ, ఏసిడిపివో మౌనిక, సూపర్‌వైజర్ లత, శైలజ, సఖీ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్ )ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి బాల బాలికల క్రీడ పోటీలు బుధవారంతో ముగిసాయి .అండర్ 14 విభాగాలలో వాలీబాల్ ,కబడ్డీ,ఖో ఖో పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో 300 మంది క్రీడాకారులు పాల్గొనగా ఇందులో అత్యుత్తమైన ప్రతిభా కనబరిచిన144 విద్యార్థిని విద్యార్థులను జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలకు ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి చెరుకు రాజన్న తెలిపారు.మండల విద్యాధికారి చెరుకు రాజన్న,మండలంలోని ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల రైతుల సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** పునరావాస గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు దృష్టి సారించి పరిష్కరించారని రత్నాపూర్ గ్రామ సర్పంచ్ గొండ రాజేందర్ అన్నారు. అక్రమంగా ఉన్న పట్టాలను తొలగించాలని 2016 సంవత్సరములు ఎవరి పేర్లపై పట్టాలు ఉన్నాయో వారికే తిరిగి పట్టాలు అందించాలని ఎమ్మార్వో ను కోరారు.రైతుల భూముల రికార్డులను పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ రాజేందర్ అన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కేసులు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తీసుకుని తవ్వితరలిస్తే పట్టుకొని చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ఎస్సై అనిల్ అన్నారు.ఈ మేరకు బుధవారం సంగెం శ్రీరాంపూర్ గ్రామం శివారులోని గోదావరి నుండి అక్రమంగా ఇసుకంతలు ఇస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## రేకులపల్లి విజయ్ కుమార్ సేవలు చిరస్మరణీయం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల కేంద్రంలో శ్రీవాణి విద్యాసంస్థలు ఏర్పరిచి విద్యారంగంలో రేకులపల్లి విజయ్ కుమార్ అందించిన సేవలు చిరస్మరణీయమని శ్రీవాణి కళాశాల అధ్యాపక బృందం ఉన్నారు.స్వర్గీయ రేకులపల్లి విజయకుమార్ ఆరో వర్ధంతి సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రీవాణి విద్యాసంస్థల అధినేత రేకులపల్లి శశాంక విజయ్ కుమార్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## బీర్పూర్ మండల స్థాయి ఎస్ జీ ఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం



**ప్రజా పక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ బీర్పూర్ ఆవరణలో నేడు మండల స్థాయి క్రీడలు స్థానిక సర్పంచ్ హరిష్ ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ హరిష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థులు క్రిడలలో మంచి నైపుణ్యత సాధించాలని కొనియాడారు.ఈ క్రీడ కర్య క్రమానికి మండలంలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు మూడు రోజుల పాటు జరిగే క్రీడా పోటీలలో పాల్గొంటారు.ఈ కార్యక్రమానికి చైర్ పర్సన్ గా మండల విద్యాశాఖాధికారి నాగభూషణం ,కన్వీనర్ మంజుల ధరణి పిడి వివిధ పాఠశాల నుండి వచ్చే విద్యార్థులకు అండర్ 14 అండర్ 17 రెండు కేటగిరీలలో కోకో వాలీబాల్ కబడ్డీ అథ్లెటిక్స్ వివిధ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి వనరులను అనగా పాల్గొనే విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన సహాకారం సూర్య పబ్లిక్ స్కూల్ వివేకానంద స్కూల్ అక్షర స్కూల్ యాజమాన్యాలు అందించడం ఎంతో అభినందనం.అలాగే క్రీడలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రైసెస్ మెమెంటోలను శ్రీరామ స్కూల్ యాజమాన్యం అందించడం ఎంతో అభినందనం నేటి కార్యక్రమంలో మండల విద్యాధికారి స్వరూప నాగభూషణం,బీరు పూర్ ఎస్సై రాజు,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు,ఎస్ జీ ఎప్ కన్వీనర్ మంజుల ధరణి,మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,పిటిలు,పిడి లు,సిఅర్పి లు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కూరగాయల సాగుకు ఎకరానికి లక్ష రూపాయల సబ్సిడీ




**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి మండలంలోని రాజారాం గ్రామంలో ఉద్యాన పంటల సాగును జగిత్యాల జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ అధికారి కె. లత సందర్శించారు.గ్రామానికి చెందిన రైతు ముత్యాల నర్సయ్య పందిరి పద్ధతిలో సాగు చేస్తున్న కూరగాయల తోటను ఆమె సందర్శించి పంట పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ అధికారి కె. లత మాట్లాడుతూ ఎలినో ప్రభావం కారణంగా పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయంగా కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పందిరి పద్ధతిలో కూరగాయల సాగు చేపట్టే రైతులకు ఎకరానికి రూ.లక్ష వరకు సబ్సిడీ అందించే అవకాశం ఉందని తెలిపారు. ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారా తక్కువ విస్తీర్ణంలోనూ మెరుగైన దిగుబడులు సాధించడంతో పాటు రైతులకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.రైతులు ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించి అందుబాటులో ఉన్న పథకాలు, సబ్సిడీల వివరాలను తెలుసుకుని వాటిని వినియోగించుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి వంశీ కృష్ణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## చర్లపల్లిలో ఘనంగా ‘పోషణ్ మాసం’ వేడుకలు

### ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సువర్ణ

**ప్రజా పక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం లోని చర్లపల్లి గ్రామంలో పోషణ మాసం షెడ్యూల్లో భాగంగా స్థానిక అంగన్వాడి కేంద్రంలో ఆధ్వర్యంలో పోషణ్ మాసం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.సమాజంలో చిన్నారులు,గర్భిణులు,బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ‘పోషణ్ మాసం’ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని,పిల్లలకు ఇంట్లోనే తయారుచేసిన పౌష్టికాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్ ఎస్. సువర్ణ పిలుపునిచ్చారు.పిల్లల ఎదుగుదలకు ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని ప్రతిరోజు అందించాలి.విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా లభించే ఆకుకూరలు, పప్పు దినుసులు, సీజనల్ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి.6 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రతిరోజు క్రమం తప్పకుండా బాలామృతం తినిపించాలని సూచించారు.ఈ వేడుకల సందర్భంగా చిన్నారులకు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పోషకాహార అవగాహనపై వీధుల్లో ర్యాలీ నిర్వహించి, హాజరైన వారందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.తిరుపతి,అంగన్వాడీ టీచర్లు జమున,యమున, తల్లులు, కిశోర బాలికలు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహిళలకు అసలైన ఆస్తి!

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని నేషనల్ హెల్త్ మిషన్ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ సుబ్రహ్మణ్యం ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ హెల్త్ డిపార్ట్‌మెంట్ జిల్లా ఇన్‌చార్జి అనూష సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అనూష,టి. శిరీష మాట్లాడుతూ.. మహిళలు సమతుల్య ఆహారం తీసుకోవడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతిరోజూ పరిశుభ్రత పాటించడం, పోషకాహారం తీసుకోవడం,శారీరక వ్యాయామం చేయడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.చిన్ననాటి నుంచే మంచి అలవాట్లువిద్యార్థినులు చిన్ననాటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం,శారీరక వ్యాయామం,మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండటం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చన్నారు.మహిళల ఆరోగ్యం కుటుంబ ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

## తాండ్ర అక్షిత రాణి ఘటనపై ఎంజెఎస్ డిమాండ్లు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** గోదావరిఖనిలో చోటుచేసుకున్న తాండ్ర అక్షిత రాణి ఘటనపై ఆమె స్వగ్రామమైన సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామంలో ఎంజెఎస్ నాయకులు విచారణ చేపట్టారు. అక్షిత రాణి లైంగిక వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు రవి, నవీన్ చిత్రీకరించినట్లు తమ దృష్టికి వచ్చిందని నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా ఎంజెఎస్ జిల్లా అధ్యక్షులు ఎదుళ్ల శంకరయ్య మహారాజ్ మాట్లాడుతూ, ఘటనపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని,నేరం రుజువైతే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఒక ప్రభుత్వ ఉద్యోగం, రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా, కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఎంజెఎస్ అండగా ఉంటుందని, నిందితులకు శిక్ష పడే వరకు పోరాటం కొనసాగిస్తామని శంకరయ్య మహారాజ్ భరోసా కల్పించారు.

## నిజాలు రాస్తే పాత్రికేయులకు బెదిరింపులు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** నిజాలు నిర్భయంగా రాసే పాత్రికేయులపై అధికార పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ నల్ల రాజన్న బెదిరింపులకు పాల్పడుతున్నాడని తమకు రక్షణ కల్పించాలని కోరుతూ మండల పాత్రికేయులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై అనిల్ కు బుధవారం ఫిర్యాదు చేశారు.ఓబులాపూర్ అటవీ పరిధిలో చెట్లను అక్రమంగా నరికి వేశారని మాజీ ఎంపీపీ నల్ల రాజన్న పై గ్రామస్తులు ఆరోపిస్తూ ఫిర్యాదు చేయగా, పలు పత్రికల్లో వార్తా కథనం ప్రచురితం కాగా పాత్రికేయులకు స్వయంగా ఫోన్ చేసి సంగతి చూస్తా అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నాడని,అధికార పార్టీ రాజకీయ బలంతో మీడియా గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్న మాజీ ఎంపీపీ రాజన్న పై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని ఇచ్చిన వినతిపత్రంలో డిమాండ్ కోరారు.మండలానికి చెందిన పాత్రికేయులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే ప్రధానమైన కీలక పాత్ర అని జెడ్పి డిప్యూటీ సీఈవో నరేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో సర్వసభ్య సమావేశాన్ని మండల స్థాయి అధికారులు సర్పంచ్లతో కలిసి నిర్వహించారు.ఎంపీడీవో శ్రీకాంత్ ఎమ్మార్వో రామచందర్, ఎంపీ ఓ మహేశ్వర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు,గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## పారదర్శకతకు సామాజిక తనిఖీ కీలకం డిఆర్‌డిఒ రఘువరన్

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** ఉపాధి హామీ పథకం పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు సామాజిక తనిఖీ కీలకమని డీఆర్డీఓ రఘువరన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అడిషనల్ డీఆర్డీఓ, డీపీఓ మధుసూదన్, అసిస్టెంట్ డీఆర్డీఓ ఎక్కల్దేవి శ్రీనివాస్, ఎంపీడీఓ సీహెచ్ గణేష్, ఎంపీఓ రామకృష్ణ రాజు,బీవీఓ వకీల్,ఎస్టియం దత్తు,అసిస్టెంట్ డీఈఓ దేవేందర్ రెడ్డి,ఎస్ఆర్పీ నరేందర్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది,సోషల్ ఆడిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక కుంకుమార్చన

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** విరాట్ విశ్వకర్మ భగవానుని పంచాహ్నిక బ్రహ్మోత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలోని గొల్లపల్లి మండల కేంద్రంలోని గాయత్రి మాత విశ్వబ్రాహ్మణ సంఘం లో బుధవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.పంచాహ్నిక కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ పురోహితులు,బ్రహ్మశ్రీ ఎదులాపురం భాస్కరాచార్యులు,రేవెల్లి తిరుపతి ఆచార్యులు ,కట్ట సత్యనారాయణ ఆచార్యులు,కొత్తపల్లి తిరుపతి ఆచార్యుల,వేద మంత్రోచ్ఛరణల మధ్య శశిదేవి సహిత ఇంద్ర మూర్తి స్వరూప శిల్పి బ్రహ్మ పూజ,శ్రీ సూక్త హవన ,విశ్వకర్మ హోమం నిర్వహించారు.గాయత్రి మాత విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పొలకల రాజ గణేష్,ప్రధాన కార్యదర్శి దేవరకొండ కర్ణాకర్,మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బలభక్తుల కిషన్,పట్టణ యూత్ అధ్యక్షులు తిప్పర్తి కుమార్ ,సజ్జనపు రవి,విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

**ప్రజాపక్షం/ధర్మపురి :** ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సమాజంలోని స్వచ్ఛంద సేవా సంస్థలు, దాతలు తమ వంతు సహకారం అందించడం ద్వారా వారికి కొంతైనా భరోసా కల్పించవచ్చని ధర్మపురి పట్టణానికి చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్మీ నరసింహ సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. పట్టణానికి చెందిన నిరుపేద గుర్రాల దుబ్బయ్య కుటుంబానికి బుధవారం లక్ష్మీ నరసింహ సేవా సంస్థ ఆధ్వర్యంలో నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

## విపరీతమైన కరెంటు కోతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**ప్రజాపక్షం / గన్నేరువరం:** గన్నేరువరం మండల కేంద్రంలో నిత్యం సాగుతున్న విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా గంటల తరబడి కరెంట్ నిలిచిపోతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉక్కపోతతో చిన్న పిల్లలు, వృద్ధులు నిద్రలేక అస్వస్థతకు గురువుతుండగా వ్యాపారులు కరెంట్ లేక తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారు. మరోవైపు విద్యార్థులు చదువుకోవడానికి అవస్థలు పడుతున్నారు. విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అప్రకటిత కరెంట్ కోతలు నివారించాలని నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని డిమాండ్ చేస్తున్నారు. సమస్యను పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని గన్నేరువరం ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## వినాయక నిమజ్జనానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ గరిమా అగర్వాల్

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల :** వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ గరిమా



అగర్వార్ ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని ప్రేమ్‌నగర్ బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్, ఎస్పీ మహేష్ బి.గితే పలు శాఖల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తిశ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వినాయక నిమజ్జనానికి కావాల్సిన నీటి సౌకర్యం, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వైద్య సేవలు, అగ్నిమాపక శాక అధికారులు సేవలు అందించాలని. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఆర్డీవో శ్రీధర్ బాబు, డిఎస్పీ నాగేంద్రచారి, నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రేడ్, జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య, తహసీల్దార్ మహేశ్, మున్సిపల్ కమీషనర్ ఖదీర్ పాషా, పోలీసులు పాల్గొన్నారు.

## ఎఐసిసికి ఇఎంఐ కట్టేందుకే బిఆర్ఎస్ భూముల చిట్టా విప్పారు

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**ప్రజాపక్షం/కరీంనగర్:** బిఆర్ఎస్ దోచుకున్న భూములపై బీజేపీ ఆధ్వర్యంలో దండ యాత్ర చేస్తామనికేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. ఆ భూముల్లో కాషాయ జెండా ఎగరేసి పేదలకు పంచి పెడతామని చెప్పారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ భూదోపిడీని సీఎం ప్రస్తావించడం వెనుక పెద్ద మతలబు ఉందన్నారు. యూపీ ఎన్నికల నేపథ్యంలో ఎఐసిసికి ఈఎంఐ కట్టేందుకే అసెంబ్లీలో బిఆర్ఎస్ భూదోపిడీని ప్రస్తావించి ఆ పార్టీతో బేరసారాలకు సిద్ధమయ్యారని చెప్పారు. బుధవారం మానకొండూరు, చింతకుంట, కొత్తపల్లి ప్రాంతాల్లో పర్యటఇంచి గణేశ్ నిమిజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందుల్లేకుండానిమజ్జన ఏర్పాట్లను చేయాలని అధికారులను కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ కు సంబంధించి 8 మంది ఎమ్మెల్యేల భూభాగోతం గురించి మాట్లాడటానికి గంట సమయం పట్టిందా... మరి 90 మంది ఎమ్మెల్యేల భూభాగోతం గురించి మాట్లాడాలంటే ఎన్ని రోజులు అసెంబ్లీ నిర్వహించాలని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు మాత్రం వేల ఎకరాల భూములను దోచుకున్నారు. బిఆర్ఎస్ నేతలు వేల ఎకరాల భూమిని కబ్జా చేశారని చెప్పడానికి వెయ్యి రోజులు పట్టిందా.. వందల ఎకరాల ఫారెస్ట్ భూములను కబ్జా చేసిన వాళ్లపై చర్యలేవని ప్రశ్నించారు. ఏఐసీసీకి ఈఎంఐ కట్టేందుకే బిఆర్ఎస్ భూముల చిట్టా విప్పారని ప్రజలకు అర్థమవుతుందని, భూముల విచారణ పేరుతో బిఆర్ఎస్ తో చీకటి ఒప్పందం బీఆర్ఎస్ సర్దడం తథ్యమని, బీఆర్ఎస్ దోచుకున్న భూములపై బిజెపి దండ యాత్ర చేస్తామన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు దొందూ దొందేనన్నారు.

## రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి




**ప్రజాపక్షం/కరీంనగర్:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజున బస్టాండ్ ఇన్ గేట్ నుండి అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం వరకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. హిందూ ముస్లిం కొట్లాటగా చిత్రీకరిస్తూ ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారిని చరిత్ర క్షమించదని, మట్టి మనుషులు చేసిన పోరాటం చరిత్రలో లిఖించదగిందన్నారు. నిజాం నిరంకుశ పాలన లో పటేల్,పట్వారి, జమిందార్, రజాకార్ల ఆగడాలకు, జాగిర్దర్ వ్యవస్థకు, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, విసునూరు రామచంద్ర రెడ్డి, జన్నారం ప్రతాపరెడ్డిల దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మహిళల పట్ల వ్యవహరించిన తీరుకి వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం చేసింది కమ్యూనిస్టు పార్టీ నాయకులే అన్నారు.కమ్యూనిస్టు పార్టీ నాయకులు సుందరయ్య గారి మార్గదర్శకత్వంలో అనేక మంది కమ్యూనిస్టు నాయకులు ఈ పోరాటంలో పాల్గొన్నారన్నారు. ఈపోరాటం ఫలితంగా 4000 గ్రామాలకు విముక్తి చేసి సుమారు 11.లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచింది కమ్యూనిస్టులే అని అన్నారు. అనేక మంది కమ్యూనిస్టు యోధుల పోరాట ఫలితంగా తెలంగాణ ప్రాంతం విముక్తి జరిగిందని యోధుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.రాజ్ కుమార్, భోగేశ్వర్, రోహిత్, ముఖేష్, సంతోష్, నవీన్ రాజ్, అరవింద్ సిరి ప్రసాద్, విష్ణు, రాజశేఖర్,శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో విద్యుత్ కోతలతో రైతులు విలవిల



**ప్రజాపక్షం / చొప్పదండి :** మండలంలో విద్యుత్ కోతలు నిత్యకృత్యంగా మారి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపికిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆరోపించారు. పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో బిజెపి రూరల్ శాఖ అధ్యక్షుడు మొగిలి మహేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చొప్పదండి సబ్ స్టేషన్‌లో సబ్ ఇంజనీర్ పోస్టు చాలా కాలంగా ఖాళీగా ఉందని 6 మంది లైన్ మెన్లు ఉండాల్సిన చోట కేవలం 3 మందితోనే నెట్టుకొస్తున్నారని తెలిపారు. సిబ్బంది కొరత వల్లనే మరమ్మత్తులు ఆలస్యమై కోతలు పెరుగుతున్నాయన్నారు. కాళేశ్వరం నీళ్లు సరిగా రాకపోవడంతో రైతులు బావుల నీటిపైనే ఆధారపడాల్సి వస్తోందని అలాంటి సమయంలో కరెంట్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మున్సిపాలిటీ పరిధిలో లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు చిన్న వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ పరిస్థితికి స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో రైతులే అధికార పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపిదళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, గుమ్లాపూర్ మాజీ ఎంపిటిసి బత్తుల లక్ష్మీనారాయణ, భూపాలపట్నం మాజీ ఉప సర్పంచ్ బైరగోని కిట్టుగౌడ్, గుమ్లాపూర్ మాజీ ఉప సర్పంచ్ విలాసాగరం అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శులు కొమ్ము రమేశ్, ఎడ్ల సురేశ్, గన్ను నరసింహారెడ్డి, కాయిత సాయికృష్ణ, ఐద మారుతి, యువమోర్చా మండల అధ్యక్షుడు పెద్ది వీరేశం, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు మడిపల్లి రాజు, ముద్దం చందు, గొల్లపల్లి ముని, మ్యాకల రాములు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పోషణ మాసం

### ప్రతి నెల పిల్లల ఎత్తు,బరువు వివరాలు నమోదు చేయాలి

### కలెక్టర్ గరిమా అగర్వాల్

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల :** జిల్లాలో పోషణ మాసాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశించారు. ఈనెల 9 నుంచి అక్టోబర్ 8 వరకు చేపట్టిన పోషణ అభియాన్ జిల్లాస్థాయి కన్వర్జన్స్ సమావేశం జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆయా శాఖల ఉన్నతాధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించారు. 9వ జాతీయ పోషణ మాసంపై రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన అంగన్వాడీ మన బాధ్యత కింద అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో అత్యాధునిక వసతులు, లైట్లు, ఫ్యాన్లు, ఆర్‌వో వాటర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో



పిల్లల ఎత్తు, బరువు, ప్రతి నెలా తప్పనిసరిగా చూడాలని ఆ వివరాలు అంగన్వాడీ యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. వారిలో సామ్, మామ్, ఎస్‌యుడబ్ల్యూ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పిల్లల ఇంటికి అంగన్వాడీ సూపర్‌వైజర్‌లు వెళ్లాలని పోషకాహారం సంరక్షణపై అవగాహన కల్పించాలని తెలిపారు. వారికి బాలామృతం ప్లస్ ఆహార పదార్థాలు అందించాలని ఎదుగుదల లోపం ఇతర ఇబ్బందులు ఉన్న పిల్లను డిఈఐసీ కేంద్రానికి తరలించాలని ఆదేశించారు. పోషన లోపం, తీవ్ర పోషణ లోపంతో బాధపడుతున్న వారిని గుర్తించి అదనపు పోషకాహారం అందించడంతోపాటు వైద్య శాఖ సిబ్బంది సమన్వయంతో వైద్య పరీక్షలు చేపట్టి పిల్లు సాధారణ స్థితికి వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈనెల 21న అన్ని అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, డిఆర్డివో లక్ష్మీనారాయణ, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, డిఏవో అఫ్జల్ బేగం, డిఎం గోపాల్, మున్సిపల్ కమీషనర్లు ఖదీర్ పాషా, పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం చేపట్టాలి



**ప్రజాపక్షం / చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ఆవరణలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం చేప్టటాలని నిర్మాణ కమిటీ సభ్యులు, మాజీ జడ్పీటిసి ఇప్పెనపల్లి సాంబయ్య డిమాండ్ చేశారు. బుధవారం టిటిడి కళ్యాణ మండపాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చొప్పదండి మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో కళ్యాణ మంపడ నిర్మాణం కోసం ఎకరం స్థలంతో పాటు లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ స్థలం విలువ రూ.20 కోట్లకు పైబడి ఉందని అయితే మండపాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా విస్తరించకపోవడంతో నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం కళ్యాణ మండపాన్ని విస్తరించడంతోపాటు అదే ఆవరణలో టిటిడి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాలని లేదంటే పట్టణ ప్రజల ఆధ్వర్యంలో నిర్మించుకునేందుకు అనుమతులు ఇప్పించాలని కోరారు. ఆయన వెంట యువజన సంఘం అధ్యక్షుడు అనుమండ్ల సత్యం, సిరిపురం లింగమూర్తి, గుండ నరసయ్య, వెంకటేశం, వల్లాల సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## కల్పిత నాయకుడు పుస్తకావిష్కరణ రద్దు చేయాలి



**ప్రజాపక్షం / గంగాధర :** హమారా ప్రసాద్ రచించిన కల్పిత నాయకుడు పుస్తకావిష్కరణను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాలు, డా.బి.ఆర్.అంబేడ్కర్ యువజన సంఘం గంగాధర మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మధురానగర్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం ఆందోలన నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు గంగాధర ప్రవీణ్ మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేడ్కర్‌పై అసత్య ఆరోపణలతో పుస్తకం రాశారని ఆరోపించారు. ఈ పుస్తకావిష్కరణను వెంటనే నిలిపివేయాలని, రచయిత బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి గునుకొండ బాబు, దళిత సర్పంచ్ కొలిపాక కవిత మల్లేశ్, మాజీ సర్పంచ్ లింగాల దుర్గయ్య,మాజీ ఎంపిటిసిలు గంగాధర రాజయ్య, న్యాతరి శివశంకర్, సెక్రటరీ తుందర్తి చంద్రశేఖర్, దళిత నాయకులు దోమకొండ మల్లన్న, తాళ్ల స్వామి, తాళ్ల నరేష్, గుడిసె తిరుపతి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రాజయ్య, మండల అధ్యక్షుడు గంగాసాగర్, శనిగరపు నరేశ్, గంగాధర నాగేశ్, అఖిల్ , బొడ్డు నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి ఊర చెరువు ఆక్రమణపై ఫిర్యాదు



**ప్రజాపక్షం / కొత్తపల్లి :** కొత్తపల్లి ఊర చెరువులో నిర్మిస్తున్న కట్టడాలు, అక్రమ లేఅవుట్లపై కరీంనగర్ సూపరిండెండింగ్ ఇంజనీర్‌కు బిజెపి పట్టణ అధ్యక్షుడు కే.చంద్రశేకర్ బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి ఊర చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలోని సర్వే నంబబర్ 686, 687 భూమిలో కాంగ్రెస్ నాయకుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారిగా మారి అక్రమంగా మట్టి నింపుతూ లే అవుట్లు ఏర్పాటు చేయడం, చెరువును కబ్జా చేసి దోచుకోవడం దారుణం అని అన్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకొని ఊర చెరువును కాపాడి రైతులను ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో రైతులకు, ప్రజలకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. కరీంనగర్ నుండి జగిత్యాల వెళ్లే రోడ్డు పక్కనే ఉన్న 17వ డివిజన్ ప్రధాన మురికి కాలువను మట్టితో పూడ్చారని సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముత్తునూరి హరీశ్, మహేశ్ పాల్గొన్నారు.

## అంబేడ్కర్‌ను కించపరిచిన వ్యక్తిపై ఫిర్యాదు

**ప్రజాపక్షం / చొప్పదండి :** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్‌ను కించపరుస్తూ కల్పిత నాయకుడు అంటూ పుస్తకం రచించిన హమారా ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ చొప్పదండి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంబేడ్కర్ వంటి మహానీయుడిని అవమానించడం దళితుల మనోభావాలను దెబ్బతీయడమేనని సమాజంలో ఇలాంటివారిపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జి కునమల్ల చంద్రయ్య, పట్టణ అధ్యక్షుడు సంబోజి సునీల్, నాయకులు బత్తుల నరసింహం, జనుప శేఖర్ పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐకి సన్మానం




**ప్రజాపక్షం / కెరమెరి :** కెరమెరి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజును పరండోలి సర్పంచ్ రాథోడ్ పుష్పలత స్థానిక ఠాణాలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం / కాసిపేట :** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు పన్నాల మహేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కిచెన్ షెడ్ పనుల్లో జాప్యం

### స్వేరోస్ జిల్లా నాయకుడు నగేష్



**ప్రజాపక్షం / రెబ్బెన :** కిష్టాపూర్ పాఠశాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన కిచెన్ షెడ్ నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని స్వేరోస్ జిల్లా నాయకులు గోలేటి నాగేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.2,76,565 అంచనా వ్యయంతో మంజూరైన ఈ పని ప్రభుత్వ పోర్టల్‌లో కొనసాగుతున్నట్లు నమోదైనా, క్షేత్రస్థాయిలో పురోగతి శూన్యమని తెలిపారు. కొత్త షెడ్ నిర్మాణం పూర్తికాకపోవడం, పాత నిర్మాణాన్ని తొలగించడంతో పాఠశాల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కిష్టాపూర్ ఎంపీయూపీఎస్ పాఠశాల కిచెన్ షెడ్ పనులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, రికార్డులను క్షేత్రస్థాయి పరిస్థితులతో పరిశీలించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అధికారులు స్పందించకుంటే గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఐఎన్‌టియుసి బలోపేతానికి మూడు బ్రాంచిలుగా విభజన

### సెక్రటరీ జనరల్ డాక్టర్ బి.జనక్ ప్రసాద్



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ఏరియాలో ఐఎన్‌టియుసి యూనియన్‌ను మరింత బలోపేతం చేసేందుకు యూనియన్ పునర్వ్యవస్థీకరణ చేపట్టినట్లు సెక్రటరీ జనరల్ డాక్టర్ బి.జనక్ ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏరియాలోని 6 అండర్ గ్రౌండ్ గనులు, 2 ఓపెన్‌కాస్ట్ గనులు, 15 విభాగాలను సమన్వయం చేసేందుకు మొత్తం ఏరియాను మూడు బ్రాంచిలుగా విభజించారు. క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే ఈ మార్పుల ముఖ్య ఉద్దేశమని నాయకత్వం పేర్కొంది. యూనియన్ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తామని నూతన బాధ్యులు తెలిపారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, జెట్టి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన చేయాలి

### కలెక్టర్ కె.హరిత



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. మండలంలోని గన్నారంలో ఉన్న తెలంగాణ మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టిక, వంటశాల, సరుకుల నిల్వ గది, పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల పఠనా సామర్థ్యాలను మెరుగుపరుస్తూ నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఆదేశించారు. విద్యార్థులు పూర్తిస్థాయిలో గురుకులాల్లో ఉండేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. మెనూ ప్రకారం సమయానికి పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం / మందమర్రి :** ఉద్యోగులు, కార్మికుల శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసానికి సింగరేణి యాజమాన్యం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎం. కార్తీక్ అన్నారు. సింగరేణి సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న 62వ వార్షిక క్రీడలు, సాంస్కృతిక పోటీలు స్థానికంగా ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా స్థానిక క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన బాస్కెట్‌బాల్ పోటీలను ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, వర్క్‌షాప్ డిప్యూటీ ఎస్ఈ నరేష్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాస్కెట్‌బాల్ వంటి ఆటలు శారీరక దృఢత్వంతో పాటు సమయస్ఫూర్తి, త్వరిత నిర్ణయ సామర్థ్యం, జట్టు సమన్వయాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ నిజమైన క్రీడాస్ఫూర్తిని చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ పెద్దపల్లి బాణయ్య, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శ్రీను, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పేదలకు భరోసా

### మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు



**ప్రజాపక్షం / జైనూర్ :** అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత భరోసానిస్తోందని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో బాధితుడు మహబూబ్ ఖాన్‌కు మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన అందజేశారు. వైద్య ఖర్చులు భరించలేని పేదలకు ఈ నిధి ఎంతో ఉపయోగపడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆపద సమయంలో ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్‌కు లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ రసీద్, ఆత్రం శంకర్, నాయకులు షేక్ ముఖీద్, సోయం మారుతి, సర్పంచ్‌లు జాలిసావ్, మనోహర్, రాజేందర్, భూపతి, మాజీ కోఆప్షన్ సభ్యులు అఫ్రోజ్ ఖాన్, షేక్ అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ :** చిన్నారుల భవిష్యత్తుకు తొలి ఐదేళ్ల కాలం అత్యంత కీలకమని, ఈ దశలో అందించే నాణ్యమైన విద్యే వారి జీవితానికి బలమైన పునాదిగా నిలుస్తుందని సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ పేర్కొన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండలంలోని గుంట్లపేట్ గ్రామంలో ఉన్న ప్రీప్రైమరీ పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు పిల్లలతో ప్రేమ, ఓర్పుతో వ్యవహరిస్తూ ఆటపాటలు, కథలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా బోధనను ఆహ్లాదకరంగా మార్చాలని సూచించారు. ప్రతి చిన్నారిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

పాఠశాలలో అందిస్తున్న విద్యాబోధన తీరుపై హర్షం వ్యక్తం చేస్తూ సిబ్బందిని అభినందించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించాలని సూచించారు.

## భార్యపై దాడిచేసిన భర్త

**ప్రజాపక్షం / కోటపల్లి :** కాపురానికి రావడం లేదన్న కోపంతో భార్య ముక్కును భర్త బలంగా కొరికి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండలంలో కలకలం రేపింది. మద్యానికి బానిసైన మణిచందర్ వేధింపులు తాళలేక భార్య మమత పిల్లలతో కలిసి పుట్టింటికి చేరుకుంది. ఆదివారం అత్తగారింటికి వెళ్లిన మణిచందర్ కాపురానికి రావాలని గొడవకు దిగాడు. అడ్డువచ్చిన మామపై దాడి చేయడంతో పాటు భార్య మమత ముక్కును బలంగా కొరికాడు. తీవ్ర రక్తస్రావమైన బాధితురాలిని మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఆస్పత్రికి తరలించారు.

## కూరగాయలతో వినాయకుడి ప్రతిమ తయారీ



**ప్రజాపక్షం / జన్నారం :** మండలంలోని కలమడుగు వివేకానంద పాఠశాలకు చెందిన యూకేజీ విద్యార్థి అజీజ్ కూరగాయలతో వినాయకుడి ప్రతిమను తయారు చేసి అందరినీ ఆకట్టుకున్నాడు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ముస్లిం విద్యార్థి రూపొందించిన వినాయకుడి ప్రతిమ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సతీష్ మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యార్థి చూపిన ప్రతిభను ప్రశంసించారు. వినూత్న రీతిలో ప్రతిమను తీర్చిదిద్ది మత సామరస్యాన్ని చాటిన విద్యార్థి అజీజ్, అతని తల్లిదండ్రులను ఆయన అభినందించారు.

## కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు



**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ :** గ్రామ ప్రజలు కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ చప్పిడే రవీందర్ సూచించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో మండలంలోని ఎల్లూరు గ్రామపంచాయతీలో ఆయన ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జీవన్ కుమార్ వైద్య సిబ్బందితో కలిసి గ్రామస్థులకు కంటి చూపు సమస్యలు, దృష్టి లోపాలపై పరీక్షలు నిర్వహించారు. దృష్టి లోపాలు, కళ్లలో మంట, నీరు కారడం, తలనొప్పి వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మరిన్ని వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కు అందజేత





**ప్రజాపక్షం / మందమర్రి :** ది గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు మందమర్రి శాఖ పరిధిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఖాతాదారు మొయ్య లావణ్య కుటుంబానికి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును సబ్ ఇన్‌స్పెక్టర్ జి. నరేష్ చేతుల మీదుగా ఆమె భర్త రాంబాబుకు అందజేశారు. నిర్భయ సేవింగ్ ఖాతా ద్వారా ఈ పరిహారం లభించింది. ఈ సందర్భంగా బ్రాంచి మేనేజర్ ఎం. సతీష్ మాట్లాడుతూ బ్యాంకు అందిస్తున్న వివిధ రుణ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తక్కువ వడ్డీకే వ్యవసాయ రుణాలు, బంగారు ఆభరణాలపై గ్రాముకు 8,600 రూపాయల వరకు రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. పరిసర గ్రామాల్లో బ్యాంకింగ్ కరస్పాండెంట్ల ద్వారా సేవలందిస్తున్నామని, ఎటిఎంలలో నిరంతరం నగదు అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు జూనియర్ ఆఫీసర్ జె. సతీష్ పాల్గొన్నారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ రాక



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలోని మోక్ష కర్ర గణపతి ని కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ దర్శించుకోవడానికి రానున్నారని మండల అధ్యక్షులు ముత్త గౌడ్ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ ప్రకటనలలో తెలిపారు.ఆయా గ్రామాల కాం్ర గెస్ సర్పంచులు,నాయకులు,అభిమానులు 11 గంటలకు రాగలరని తెలిపారు.

## అంగుళంన్నర రాంజీగోండ్ రాతి శిల్పం



**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్ :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని కవి, కళాకారుడు పోలీస్ భీమేశ్ అంగుళంన్నర పరిమాణంలో రాంజీగోండ్ రాతి శిల్పాన్ని రూపొందించారు. కేవలం గంటన్నర వ్యవధిలోనే చిన్నపాటి రాతిముక్కపై రాంజీగోండ్ రూపాన్ని సజీవంగా మలచడం విశేషంగా నిలిచింది.తెలంగాణ చరిత్రలో వీరత్వానికి, స్వాభిమాన పోరాటానికి ప్రతీకగా నిలిచిన రాంజీగోండ్ స్ఫూర్తిని భావితరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ సూక్ష్మ శిల్పాన్ని రూపొందించినట్లు కళాకారుడు పోలీస్ భీమేశ్ తెలిపారు. రాతిపై చెక్కే కళ ద్వారా చరిత్రను స్మరించుకోవడంతో పాటు యువతలో తెలంగాణ చారిత్రక వారసత్వంపై అవగాహన తన భీమేశ్ పేర్కొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడు జగదీశ్వర్‌కు పరామర్శ



**ప్రజాపక్షం /సారంగాపూర్ :** సారంగాపూర్ మండల కేంద్రంలోని విశ్రాంత ఉపాధ్యాయుడు మహిపాల్ జగదీశ్వర్ సతీమణి లక్ష్మి (53) గుండెపోటుతో ఇటీవల స్వర్గస్తులయ్యారు.ఈ సందర్భంగా బుధవారం జగదీశ్వర్ ని,వారి కుటుంబ సభ్యులను నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి.సత్యనారాయణ గౌడ్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట సారంగాపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు వై. వీరయ్య, సుధీర్ సింగ్ ,రమేష్,గణేష్,ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి గణేష్ , సాయన్న,తదితరులు ఉన్నారు.

## ఓజోన్ పొరను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

రామకృష్ణారావు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల్ అటవీ క్షేత్ర అధికారి శ్రీ రామకృష్ణారావు విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణలో ఓజోన్ పొర ప్రాముఖ్యతను వివరించారు. సంతోష్, వెన్నెల, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, కించపరిచే విధంగా పోస్టులు చేసిన హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ నెల 18న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన అడ్డుకోవాలని కోరారు.అనంతరం హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుంటోళ్ల వెంకటస్వామి,కొంతం మురళీధర్, ఎలమల రాజేశ్వర్, ఎలమల ప్రభాకర్, సందీప్, మసీదు రమేష్, కప్పకంటి సురేష్, సంపత్, దినేష్, వినోద్, గంగాధర్, తదితర జిల్లా, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న దరువు భోజన్న :** నిరసన కార్యక్రమంలో సారంగాపూర్ గ్రామానికి చెందిన ఉత్తమ కళాకారుడి అవార్డు, రివార్డు గ్రహీత, ప్రజా కళాకారుడు దరువు భోజన్న తనదైన ప్రత్యేక శైలిలో డప్పు వాయిద్యంతో ఆకట్టుకున్నారు.డప్పు దరువుతో కార్యక్రమంలో ఉత్సాహాన్ని నింపుతూ పాల్గొన్న వారిని ఉర్రూతలూగించారు.ఆయన కళా ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక నిలిచింది.

## దళిత న్యాయవాదికి న్యాయం చేయండి




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** దళిత న్యాయవాది కుటుంబంపై వేధింపులు చేస్తున్న ఆర్మీ రిజర్వ్(ఏఆర్) కానిస్టేబుల్ మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆలిండియా ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ ఫోరం చైర్మన్, సుప్రీం కోర్టు అడ్వకేట్ వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు. నిర్మల్ లో ప్రెస్ క్లబ్ లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల నిర్మల్ రూరల్ ప్రాంతంలోని విజయనగరం కాలనీ రోడ్డులో నివాసం ఉంటూ..జిల్లా కోర్టులో న్యాయవాద వృత్తి నిర్వహిస్తున్న ఆర్. రత్నరావు ఇంటి మీద, బోరుబావిపై దౌర్జన్యంగా నిర్మల్ మున్సిపల్ ఆఫీసర్లకు,పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేసి..ఆ బోరు తీయించేసి.. బోరు బావిలో రాళ్లు మట్టి నింపారని ఆరోపించారు.ఆధునిక కాలంలోనూ కులాల పేరిట వివక్ష, అణచివేతకు పాల్పడటం దారుణం అన్నారు. బాధిత కుటుంబం న్యాయం కోసం అడిగితే మున్సిపల్ అధికారులు, నిర్మల్ రూరల్ పోలీసులు స్పందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ శ్రీనివాస్, అతని కుటుంబ సభ్యుల మీద చర్యలు తీసుకోవాలని, న్యాయవాది రత్నం కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కులం పేరిట దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీ, డిఎస్పిలకు ఫిర్యాదు చేశామన్నారు.రెండుమూడు వారాలు గడుస్తున్న.. పోలీసుల నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. హైకోర్టులో పోలీస్, మున్సిపల్ యంత్రాంగాన్ని మేం ప్రాసిక్యూట్ చేయిస్తామని, ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ ఫోరం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ ఫోరం తెలంగాణ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి న్యాయవాది పి రాజలింగం,ఐ హెచ్ ఆర్ సి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫిడరేషన్ ఐ ఎస్ ఆర్ సి తెలంగాణ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షురాలు ఎం. అర్చన,నిర్మల్ జిల్లా శాఖ అధ్యక్షులు కె వెంకటస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన మార్గాన్ని పర్యవేక్షించిన సీఐ



**ప్రజాపక్షం/ముధోల్ :** ముధోల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే నిమజ్జన మార్గాన్ని సీఐ రవీందర్ నాయక్ పలు శాఖల సిబ్బంది,స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు.నిమజ్జనం రోజున ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విద్యుత్ సిబ్బంది అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.నిమజ్జన మార్గంలో ఎక్కడ గుంతలు ఉన్న వాటిని గ్రామ పంచాయతీ సిబ్బంది సరిచేసి మార్గాన్ని సుగమం చేయాలన్నారు.వినాయక చవితి ప్రారంభం ముందు రోజునుండే పోలీసులు నిరంతరం గస్తీ కాస్తున్నారని నిమజ్జనం రోజున సైతం పటిష్ట బందోబస్తుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అదేవిధంగా అనంతరం నిమజ్జనం చేసే చోటును పరిశీలించి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సిస్, ఏ ఎస్సై యశ్వంత్, నాయకులు ఇజాజోద్దీన్, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

## పాలజ్ కర్ర గణపతి దర్శనానికి ప్రత్యేక బస్సులు

నిర్మల్ డీఎం పండరి




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** ఆర్టీసీ నిర్మల్ డిపో ఆధ్వర్యంలో నిర్మల్ నుండి పాలజ్ లో గల ప్రసిద్ధ కర్ర గణపతి దర్శనానికి వెళ్లే భక్తుల కొరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కే. పండరి తెలిపారు.ఈ బస్సుల్లో నిర్మల్ నుండి పాలజ్ వరకు ప్రయాణ ఛార్జీగా పెద్దలకు 140, పిల్లలకు 90 గా నిర్ణయించారు.తెలంగాణ ప్రభుత్వ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఈ ప్రత్యేక బస్సుల్లోనూ ఉచిత ప్రయాణ సదుపాయం వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. మరిన్ని ప్రయాణ వివరాలు మరియు ఇతర సమాచారం కోసం భక్తులు నిర్మల్ బస్టాండ్ స్టేషన్ మేనేజర్‌ను 7382842265 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు. భక్తులందరూ ఈ ప్రత్యేక బస్సు సర్వీసుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎం పండరి కోరారు.

## ప్రతి ఇంటికి తాగునీరు అందించండి

మిషన్ భగీరథ ఏఈ ని కోరిన ఆష్టా గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్

**ప్రజాపక్షం/ముధోల్ :** గ్రామంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆష్టా గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ మిషన్ భగీరథ ఏఈ హరిచందన ను కోరారు.బుధవారం ఆమె ఆష్టా గ్రామంలో పర్యటించి సమస్యలను ఆరా తీశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామ ప్రజల పక్షాన మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికీ కొన్ని ఇళ్లకు తాగు నీరు అందడం లేదని మరి కొన్ని వీధుల్లో నీరు సరఫరా అవడానికి సరైన పైప్ లైన్ చేయలేదని పేర్కొన్నారు.అదేవిధంగా రానున్న గోదావరికి వెళ్ళే అప్రోచ్ రోడ్డుపై సైతం తాగునీటి నల్లాలు ఏర్పాటు చేయాలని విన్నవించారు.ఈ సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోశెట్టి,గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన అర్ష నవ్యశ్రీ లకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** బాగాపూర్ గ్రామానికి చెందిన శ్రీమతి అర్ష ఇందిర సాయన్న దంపతుల కుమార్తె అర్ష నవ్య శ్రీ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించినందుకు మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు మరియు విజయ డైరీ ఫీల్డ్ సూపర్వైజర్ శ్రీ దండే రమేష్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి సీటు సంపాదించినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఎంబిబిఎస్ పూర్తయిన తర్వాత పేద ప్రజలకు ఉచితంగా సేవ చేయాలని తల్లిదండ్రులను దైవంగా చూసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంద్రకరణ్ రెడ్డి,శేఖర్ రెడ్డి,భోజన్న, పాల్గొన్నారు

## చైతన్య మండల సమైక్యలో విజన్ బిల్డింగ్‌పై అవగాహన



**ప్రజాపక్షం /దిలావర్‌పూర్ :** మండల కేంద్రంలో చైతన్య మండల సమైక్య కార్యాలయంలో బుధవారం రోజున విజన్ బిల్డింగ్, నమూనా మండల సమాఖ్యపై ఒక్కరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఒకుగల్లు మండల సమైక్యకు చెందిన సీనియర్ సీఆర్‌పీలు సీహెచ్ అనూష,అనిత హాజరై సభ్యుల యాజమాన్యం,నియంత్రణలో సమాఖ్యలు పనిచేసే విధానం, ఆర్థిక పరమైన అంశాలు,సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించారు. లక్ష్య సాధనకు దృష్టి, లక్ష్యం, ఉద్దేశాలు,వ్యూహాలు, కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఎవరు ఏ పని చేయాలి, ఎప్పుడు పూర్తి చేయాలి అనే అంశాలను ముందుగానే నిర్దేశించుకోవాలని తెలిపారు.నిర్ణయించిన కార్యక్రమాలకు గడువు తేదీ తప్పనిసరిగా ఉండాలని వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం అడ్డిగ భోసు,సీసీలు సాయన్న, పోశెట్టి, ముత్యం, శ్రీనివాస్, 22 గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు, వీఓఏలు, అకౌంటెంట్, ఆపరేటర్ పాల్గొన్నారు.

## ఊరేగింపు రహదారులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్



**ప్రజాపక్షం/భైంసా :** భైంసా మున్సిపాలిటీ పరిధిలో గణేష్ విగ్రహాల ఊరేగింపు జరిగే ప్రధాన రహదారులను మున్సిపల్ అధికారులతో కలిసి మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా నగరంలోని ప్రధాన రహదారులు, వినాయక మండపాలు ఏర్పాటు చేసే ప్రాంతాలు,గణేష్ విగ్రహాల ఊరేగింపు మార్గాలు, ప్రధాన కూడళ్లు,నిమజ్జన ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చైర్మన్ చర్చించారు. అనంతరం గణేష్ విగ్రహాల ఊరేగింపు జరిగే ప్రధాన రహదారుల్లో గుంతలు, దెబ్బతిన్న రోడ్లను గుర్తించి ప్యాచ్ వర్క్లను,అవసరమైన ప్రాంతాల్లో గ్రావెల్ వేయడంతో పాటు వర్షాల కారణంగా ఏర్పడిన గుంతలు, నీరు నిలిచే ప్రాంతాలను చైర్మన్ ప్రత్యేకంగా పరిశీలించి భక్తులు, వాహనదారులు, గణేష్ విగ్రహాలను తరలించే వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చైర్మన్ దగ్గరుండి సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఇద్రిస్ బేగ్, కౌన్సిలర్లు, ఉన్నారు.

## సాయుధ పోరాట వార్షికోత్సవం



**ప్రజాపక్షం/బోథ్ :** 78వ తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవం సందర్భంగా బోథ్ బస్టాండ్ అదిలాబాద్ జిల్లా కన్వీనర్ బరతాల గోవర్ధన్ జెండా ఆవిష్కరించి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీగా నినాదాలు చేస్తూ వెళ్లి అమరుల స్తూపం వద్ద అమరులను స్మరించుకుంటూ పూలు సమర్పించడం. అనంతరం బస్టాండ్ నుంచి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధపోరాటఅమరవీరులను స్మరించుకుంటూ నినాదాలు చేశారు.అమరవీరుల స్తూపం వద్ద అమరులకు పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన



**ప్రజాపక్షం/నేరడిగొండ:** మాతా శిశు సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నేరడిగొండ మండలం లక్కంపూర్ గ్రామంలో బుధవారం పోషణ్ అభియాన్ మాసోత్సవాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్నప్రాసన, సీమంతాలు, అక్షరాభ్యాసం చేశారు. గర్భిణుల నమోదు, ఆరోగ్య పరీక్షల ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుజాత గంగాధర్, హెచ్‌ఎం ప్రకాష్, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, గోదావరి, లక్ష్మి పాల్గొన్నారు.

## సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దుచేయాలి

### ఎండిఎం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి తోపునూరు చక్రపాణి



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** సెంట్రలైజ్డ్ కిచెన్ విదానం పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేటు సంస్థలకు అప్పగించరాదని, కాంగ్రెస్ ప్రభుత్వం వంట కార్మికులకు రూ. 10 వేల వేతనం హామీని వెంటనే అమలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల (ఎండిఎం) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి తోపునూరు చక్రపాణి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో రాష్ట్ర కమిటి పిలుపు మేరకు దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందించే అల్పాహార పథకాన్ని మధ్యాహ్న భోజన కార్మికులకే అప్పగించాలన్నారు. సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం పేరుతో మద్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేటు సంస్థలకు అప్పగించవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వంట కార్మికులకు రూ. 10 వేత వేతనం ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. వంట కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల బాధ్యులు జిల్లా ఎఐటియుసి కోశాధికారి ఫిరోజ్ అలీ, సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, అధ్యక్షురాలు బైరి సాయమ్మ, అధ్యక్షురాలు నాగలక్ష్మి , నరేష్, కవిత, బాబాయమ్మ, లక్ష్మి పోసాని కార్మికులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా



**ప్రజాపక్షం/నేరడిగొండ:** పంట నష్టంతో ఆత్మహత్య చేసుకున్న కిష్టాపూర్ రైతు సోలాంకి శ్రీకాంత్ కుటుంబానికి రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్ సొసైటీ, రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో ఆర్థిక భరోసా కల్పించారు. అందించిన రూ.50 వేల విలువైన మేకల ద్వారా వచ్చిన రాబడితో ఆ కుటుంబం సంతోషంగా ఉందో లేదో బుధవారం రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న పరిశీలించారు. రైతు కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు స్వయం ఉపాధి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విలాస్, చరణ్ సింగ్, షారుక్ పాల్గొన్నారు.

## ప్రమాద బాధితునికి అండగా నిలిచిన యువత

**ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ :** భీమ్‌గల్ మండలం బడాభీమ్‌గల్‌కు చెందిన దుమ్మాల లింబన్న భార్య దుమ్మాల సుజాత ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందటంతో గ్రామ ఛాలెంజ్ యూత్ అసోసియేషన్ సభ్యులు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన యూత్ సభ్యులు తమ సంఘం ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.25000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవటం అత్యంత విచారకరమని, బాధిత కుటుంబానికి మా వంతుగా ఈ చిన్నపాటి సాయమందించామని తెలిపారు. యువత ఎల్లప్పుడూ సమాజ సేవలో, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవంలో ముందుంటుందన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు బాలరెడ్డి, ప్రశాంత్, శ్రీకాంత్, సందీప్, మూర్తి, భూమేశ్వర్, సంజీవ్ పాల్గొన్నారు.

## పాడి రైతులకు మెరుగైన వైద్య సేవలు

### దూద్రామ్ రాథోడ్

**ప్రజాపక్షం/నేరడిగొండ:** పాడి రైతులకు మెరుగైన పశు వైద్య సేవలు అందించాలని జిల్లా పశుగణాభివృద్ధి శాఖ అధికారి దూద్రామ్ రాథోడ్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రంతో పాటు వాంకిడి, వడూర్ గోపాలమిత్ర సెంటర్లను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, సిబ్బంది హాజరును పరిశీలించి పలు సూచనలు చేశారు. సేవలందించడంలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ జీవన్ రాథోడ్, డాక్టర్ గోవింద్ నాయక్, సర్పంచ్ శ్రీకాంత్, చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు

## కళాభారతి ఆడిటోరియం పనులు వేగవంతం చేయాలి

### కలెక్టర్ భవేష్ మిశ్రా



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయ స్థలంలో నిర్మిస్తున్న కళాభారతి ఆడిటోరియం పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. బుధవారం ఆయన ఆడిటోరియం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ వేడుకల కోసం ఆధునాతన సదుపాయాలతో గ్రౌండ్‌ఫ్లోర సహా ఐదు అంతస్తులతో నిర్మిస్తున్న భవన సముదాయ పనుల వివరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెండు బ్యాంకెట్ హాల్స్ సుమారు 1400 మంది కూర్చునే సామర్థ్యంతో ఆడిటోరియం, ఆర్ట్ గ్యాలరీ పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే ఫ్రేమ్ వర్క్ పూర్తయినందున మిగతా పనులను కూడా వేగవంతంగా జరిపించాలని కలెక్టర్ సూచించారు.అన్ని హంగులతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్,వసతి గృహ సముదాయాల నిర్మాణాల కోసం ఎంపిక చేసిన స్థలాలను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. గుండారం గ్రామంతో పాటు నాగారం, నందిగుట్ట ప్రాంతాల్లోని స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. సమగ్ర వివరాలతో ప్రతిపాదనలను పంపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఒ రాజేంద్రకుమార్, ఆర్అండ్‌బి ఇఇ ప్రవీణ్, రెవెన్యూ శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులున్నారు.

## 'విపస్సి' ధ్యాన కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మోక్షానంద బుద్ధ విహార్ (ఎంబివి)లో ఐతిహాసిక 'విపస్సి ధ్యాన కేంద్రం' ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమం సంఘపాల బంతే చేతుల మీదుగా ధమ్మ ధ్వజారోహణ, బుద్ధపాల బంతి చేతుల మీదుగా బుద్ధ విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. హైదరాబాద్ నుంచి వచ్చిన చెన్నూరి ఆంజనేయరెడ్డి, కెకె. రాజు, గౌతంప్రసాద్ అతిథి ఉపన్యాసాలు చేశారు. విగ్రహాదాత డాక్టర్ పాకాల మమత, ప్రారంభంలో విగ్రహ ప్రతిష్టాపన ప్రార్థన, త్రిషరణం, పంచశీలాలు పఠించారు. చివరలో ఎంబివి చీఫ్, త్రిపీటక అనువాదకులు, బౌద్ధ మేధావి బంతే ధమ్మరక్షిత 'విపస్సి'ధ్యానం అవసరాన్ని ఉపాసకులకు చక్కగా వివరించారు. ఇక ముందు మాట్లాడుతూ ఈ రోజు ఇతిహాసిక సుదినం 'మనసు' చెంచలమైన పాదరసం లాంటిది. దానిని స్థిరంగా ఉంచటం కోసం ధ్యాన్యం అవసరం. కార్యక్రమంలో స్థానిక ఉపాసకులతో పాటు మోర్తాడ్ మండలంతో పాటు హైదరాబాద్, ఎపి, ముంబై నుంచి భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## అన్నదాన కార్యక్రమం

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ఒడ్యాట్ గ్రామంలో బుధవారం భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ గణేష్ మండలి వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది. గ్రామంలోని అన్ని యూత్‌లలోని యువకులు స్వచ్ఛందంగా పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భగత్‌సింగ్ యూత్ పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని గణేష్ మండలి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు..

## మిల్లర్లు దారికి రాకపోతే ముట్టడికి దిగుతాం

### కాంగ్రెస్ నాయకుడు పులి శ్రీనివాస్ హెచ్చరిక



**ప్రజాపక్షం/ఎడపల్లి:** రైస్ మిల్లులను వెంటనే తెరవకపోతే రైతులతో కలిసి మిల్లుల ముందు ధర్నా చేపడుతామని ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ప్రభుత్వం ధాన్యానికి రూ. 2390మద్దతు ధరతో పాటు రూ. 500బోనస్ ఇస్తూ రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేస్తుంటే, కొంతమంది బడా మిల్లర్లు సీఎంఆర్ ధాన్యాన్ని పక్కదోవ పట్టించి కోట్ల రూపాయలకు అమ్ముకోవడం క్షమించరాని విషయమని ఆయన మండిపడ్డారు. రైస్ మిల్లుల బంద్‌ను నిరసిస్తూ బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పులి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బడా మిల్లర్ల అక్రమాల వల్ల నిజాయితీగా ఉన్న చిన్న రైస్ మిల్లర్లు సైతం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. సమ్మె పేరుతో మిల్లులను మూసివేయడం సరైన పద్ధతి కాదని, మిల్లుల బంద్ వల్ల పౌర సరఫరాల శాఖ ద్వారా పేదలకు అందే ఉచిత బియ్యం పంపిణీకి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యగారంగా పేరుపొందిన నిజామాబాద్ జిల్లా నుంచే రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు బియ్యం సరఫరా అవుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో మిల్లర్లు సమ్మెకు దిగి అసహకరించడం తగదని సూచించారు. మిల్లర్లు ఆలోచించుకోవడానికి 48గంటల సమయం ఇస్తున్నామని, ఈ గడువులోగా మిల్లులను ప్రారంభించి మిల్లింగ్ పూర్తి చేసి ప్రభుత్వానికి బియ్యం అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులందరినీ ఏకం చేసి మిల్లుల ముట్టడికి పూనుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగం, బోధన్ డివిజన్ ఆత్మా చైర్మన్ కృష్ణా రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రత్నాకర్, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని పటిష్టం చేశారు




**ప్రజాపక్షం/మోర్తాడ్ :** మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజానిలయంలో బుధవారం పిసిసి మహేష్‌కుమార్ గౌడ్ తన పదవి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ మాట్లాడుతూ ఆ పదవిలో పిసిసి మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీకి చేకూర్చిన బలం కార్యకర్తలకు కల్పించిన భరోసా కాంగ్రెస్ పార్టీని ఎంతో పటిష్టం చేశారన్నారు. కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది

### సర్పంచ్ నీరడి జ్యోతి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పోచారం గ్రామ సర్పంచ్ నీరడి జ్యోతి రవి కుమార్ తెలిపారు. ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను ఆమె అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. గతంలో గ్రామంలో 370 రేషన్ కార్డులు మాత్రమే ఉండగా, ప్రస్తుతం కొత్తగా మరో 57 మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా పంపిణీ చేయలేదని విమర్శించిన ఆమె, పేద, మధ్య తరగతి వర్గాల సంక్షేమమే ప్రస్తుత ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, సెక్రెటరీ పద్మ, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు వినూత్న చర్య



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా సుర్భిర్యాల్ గ్రామసర్పంచ్ శ్రీనివాస్ వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మంగళవారం ప్లేట్లు గ్లాసులను అందజేశారు. పర్యావరనానికి హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించటంతో పాటు పునః వినియోగించే ప్లేట్లు, గ్లాసులను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. వినాయక చవితి వేడుకల ను పర్యావరణ హితంగా నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామప్రజలు సర్పంచ్ చేపట్టిన పర్యావరణహిత కార్యక్రమాన్ని అభినందించారు. పరిశుభ్రత, పర్యావర ణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలన్నారు.

# డియుఎస్‌యు ఎన్నికల ప్రచారం

**ప్రజాపక్షం / గంగాధర :** ఎన్ఎస్‌యుఐ జాతీయ అధ్యక్షుడు వినోద్ జాకాడ్, నేషనల్ కోఆర్డినేటర్ మన్నె జీవన్ ఆదేశాల మేరకు దేశ రాజధాని ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో కరీంనగర్ జిల్లా గంగాధర మండలానికి చెందిన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల సుమంత్ పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీ యూనివర్సిటీ పరిధిలోని విద్యార్థులను కలిసి ఎన్ఎస్‌యుఐ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్ఎస్‌యుఐ నిరంతరం పోరాడుతుందని విద్యార్థుల గొంతుకగా నిలిచే ఎన్ఎస్‌యుఐ అభ్యర్థులను గెలిపించాలని తాళ్ల సుమంత్ కోరారు.

# ఘనంగా రాజేశ్వర్‌రావు జయంతి వేడుకలు

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** హుజురాబాద్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి రాజేశ్వర్ రావు అని, వారు చేసిన పనులే ఇప్పటికీ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని, వారు చూపిన బాటలో నడుస్తూ ప్రజలకు మరింత సేవ అందజేస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు వొడితెల రాజేశ్వర్ రావు జయంతి సందర్భంగా పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డులో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, అధికార ప్రతినిధులు, అన్ని మండల, పట్టణ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ, సేవాదళ్, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ రద్దుపై మనస్తాపం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో బుధవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. తమకు వస్తున్న వికలాంగుల పెన్షన్‌ను అధికారులు అకస్మాత్తుగా నిలిపివేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఇద్దరు దివ్యాంగులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం భవనంపైకి ఎక్కి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. బాధితుల కథనం ప్రకారం.. ముత్తారం మండలం రామకృష్ణాపూర్ (ఇప్పలపల్లి) గ్రామానికి చెందిన సూరం రాజబాపు, పెద్దపల్లి సత్తయ్యలు వికలాంగులు.గత కొంత కాలంగా వీరికి ప్రభుత్వం నుంచి వికలాంగుల పింఛను అందుతోంది. అయితే, ఇటీవల అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా వారి పెన్షన్లను అకస్మాత్తుగా తొలగించారు.ఆసరా కోల్పోయిన తాము ఎలా బతకాలంటూ వారు గత కొన్ని రోజులుగా తీవ్ర ఆవేదన చెందుతున్నారు.ఈ క్రమంలో బుధవారం ముత్తారం ఎంపిడిఒ కార్యాలయానికి చేరుకున్న బాధితులు,తమకు న్యాయం జరగడం లేదని మనస్తాపంతో కార్యాలయ భవనంపైకి ఎక్కారు.తమతో తెచ్చుకున్న పురుగుల మందును తాగేందుకు ప్రయత్నించారు. దీనిని గమనించిన తోటి ప్రజలు,కార్యాలయ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. సమాచారం అందుకున్న అధికారులు, సిబ్బంది వెంటనే అప్రమత్తమై భవనంపై ఉన్న వికలాంగులను నచ్చజెప్పి కిందకు దించేందుకు ప్రయత్నించారు.

# సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం / జన్నారం :** పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ సమతుల్య ఆహారం తీసుకోవాలని హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్ సూచించారు. మండలంలోని రాంపూర్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన పోషణ మాసోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోషకాహార లోపం వల్ల రక్తహీనత, ఎదుగుదల లోపం, తక్కువ బరువుతో శిశువులు జన్మించడం వంటి సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. స్థానికంగా సులభంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు, తృణధాన్యాలు, ప్రోటీన్లు పుష్కలంగా ఉండే పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నూతి రామయ్య, ఐసిడిఎస్ సూపర్ వైజర్ వెంకటలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు విజయ, సుశీల, మగ్గిడి సంధ్యారాణి, ఆశా కార్యకర్త రాజమణి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం



**ప్రజాపక్షం / జైపూర్ :** గ్రామాల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఇందారం గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్, ఉప సర్పంచ్ ఎల్కటూరి శివ పేర్కొన్నారు. మండలంలోని ఇందారం గ్రామంలో తొమ్మిది లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో చేపట్టనున్న సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు బుధవారం వారు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర కార్మిక, గనులు, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సహకారంతో ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామంలోని 9, 10, 12వ వార్డుల పరిధిలో మేకల లచ్చులు ఇంటి నుంచి హెచ్‌కేఆర్ రోడ్డు వరకు, ముక్త భూమయ్య ఇంటి నుంచి హెచ్‌కేఆర్ రోడ్డు వరకు రెండు వైపులా మురుగు కాలువల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దగ్గుల రమేష్, బద్దెల సాయికృష్ణ, బేధ లాస్య ప్రసాద్, చేగొండ మౌనిక శ్రీనివాస్, పులి వెన్నెల సతీష్, సంకటి ఒదక్క నరేష్, ఓల్లాల రవి కిరణ్ పాల్గొన్నారు.

# బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/భీమ్‌గల్:** బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, మండల నూతన కార్యవర్గం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌కు చెందిన డాక్టర్ షఫీ ఘనంగా సన్మానించారు. అధ్యక్షులుగా ఖదీమ్ ఇక్బాల్ (నూర్ ఉల్ హుదా స్కూల్), కార్యదర్శి హరీష్ (గ్లోబల్ స్కూల్), కోశాధికారి రిజ్వాన్ ఉద్దీన్ (డెక్కన్ స్కూల్) అభివృద్ధి కోసం ఐక్యంగా పని చేస్తామన్నారు. నాణ్యమైన విద్య కోసం బడ్జెట్ పాఠశాలల అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలన్నారు.అలాగే నాణ్యమైన విద్యను ప్రోత్సహించటం, పాఠశాల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించిన ప్రోత్సహించిన డాక్టర్ షఫీకు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పంట కుంటల పనుల్లో నాణ్యత పాటించాలి

ఎపిఒ ఈశ్వర్ డేవిడ్



**ప్రజాపక్షం / మందమర్రి :** పంట కుంటల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్దేశిత కొలతల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని ఎపిఒ ఈశ్వర్ డేవిడ్ సూచించారు. మండలంలోని ఆదిల్‌పేట, మామిడిగుట్ట, చిర్రకుంట గ్రామాల్లో జలసిరి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పంట కుంటల (ఫారం పాండ్స్) నిర్మాణ పనులను బుధవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కుంటల నిర్మాణ విధానం, కొలతలు, పనుల పురోగతిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పంట కుంటల ద్వారా వర్షపు నీటిని సమర్థవంతంగా నిల్వ చేసుకుని వ్యవసాయానికి సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రైతులకు పూర్తి ప్రయోజనం చేకూరేలా నిర్మాణాలు చేపట్టాలని, పనుల నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో ఫీల్డ్ అసిస్టెంట్ బాపురావు పాల్గొన్నారు.

# పత్తి, వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**ప్రజాపక్షం / కౌటాల :** పంటలను ఆశిస్తున్న తెగుళ్ల నివారణకు రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం సూచించింది. మండలంలోని తాటిపల్లి, మొగడ్‌దగడ్, బాలేపల్లి శివారుల్లో శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి పత్తి, వరి పంటలను పరిశీలించారు. పత్తిలో గులాబీ రంగు పురుగు, ఆకుముడత, తామర పురుగుల నివారణకు ఎకరాకు ఐదు లింగాకర్షక బుట్టలు అమర్చుకోవాలని తెలిపారు. లీటరు నీటికి 5 మిల్లీలీటర్ల వేప నూనె కలిపి పిచికారీ చేయాలని, అవసరమైనప్పుడే పురుగు మందులు వాడాలని సూచించారు. వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు ఎకరాకు 10 పక్షి స్థావరాలు ఏర్పాటు చేయాలని, పొలాల్లో నీటిని నిరంతరం నిల్వ ఉంచరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. మహేష్, ఎక్స్‌టెన్షన్ శాస్త్రవేత్త పి. సాధ్వి, మండల వ్యవసాయ అధికారి బి. నాగరాజు, విస్తరణ అధికారి ఘన్‌శ్యామ్, సంస్థ ప్రతినిధి సుమలత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం



**ప్రజాపక్షం / జైనూర్ :** మండల స్థాయి బెస్ట్ టీచర్ అవార్డు పొందిన ఉపాధ్యాయురాలిని స్ఫూర్తిగా తీసుకుని ఉపాధ్యాయులంతా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాధికారి మధుకర్ అన్నారు. జైనూర్ మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అయేషా మండల స్థాయి బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక జడ్పీఎస్ఎస్ తెలుగు మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయేషా అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఆమెకు అభినందనలు తెలియజేశారు.

# పిసిసి చీఫ్ రెండేళ్ల పదవీకాలం పూర్తి




**ప్రజాపక్షం/ఆర్మూర్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పదవీ బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సాయిబాబాగౌడ్ మాట్లాడుతూ మహేష్‌కుమార్‌గౌడ్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, ఆర్మూర్ కౌన్సిలర్లు గంగూలీ శాల ప్రసాద్, భూపేందర్, హన్మాండ్లు, సుమన్, భారత్ గ్యాస్ సుమన్, డార్లింగ్ రమేష్, సృజన, మల్లన్న, నాయకులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్‌పై అమరప్రసాద్ వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బిఆర్.అంబేడ్కర్‌పై అమర ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను చేపూర్ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు. అంబేడ్కర్ దేశంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని, ఆయన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని దాసరి శ్రీకాంత్ పేర్కొన్నారు. అంబేడ్కర్ వంటి మహనీయులపై బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేయడం సమాజ భావోద్వేగాలను దెబ్బ తీసేలా ఉందన్నారు. ఇకపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం కాకుండా ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అంబేడ్కర్‌ను అవమానించే వ్యాఖ్యలను ప్రజలు ఖండించాలని శ్రీకాంత్ కోరారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన బండి సంజయ్

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, నగర మేయర్, డిప్యూటీ మేయర్ లతో కలిసి బుధవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ మానకొండూరు, చింతకుంట, కొత్తపల్లి ప్రాంతాల్లో పర్యటించి గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందుల్లేకుండా ఉత్సాహంగా నిమజ్జనోత్సవాలు జరుపుకునేలా గణేష్ నిమజ్జన ఏర్పాట్లను చేయాలని అధికారులను కోరారు. గణేశ్ నిమజ్జన ఉత్సవాల కోసం రూ.1.5 కోట్లను కేటాయించామని, గతేడాదితో పోలిస్తే మూడింతలు ఎక్కువ నిధులు కేటాయించామన్నారు. నిమజ్జనానికి అవసరమైన క్రేన్లను అందుబాటులో ఉంచుతామన్నారు. నిమజ్జనానికి ఇబ్బంది లేకుండా మూడు రోజుల ముందే నీళ్లను విడుదల చేయాలని, ప్రజల సెంటిమెంట్ తో ఆటాలాడితే సహించే ప్రసక్తే లేదన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆనందోత్సవాలతో నిమజ్జన ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు.